ప్రజాశక్తి
శనివారం 3 మే 2025
5
శ్రీకాకుళం



పబ్లిక్ హెల్త్ ఎస్ఇగా సుగుణాకర్



ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రజారోగ్య శాఖలో కార్యనిర్వాహక ఇంజినీరుగా పనిచేస్తున్న పొగిరి సుగుణాకర్‌కు సూపరింటెండెంట్ ఇంజినీరుగా ఉద్యోగోన్నతి లభించింది. ఈమేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అబినందించారు. పైడి రాజారావు, పైడి సాంబమూర్తి, చింతాడ భూషణరావు, బగాది కృష్ణారావు తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

'మడ్డువలస' మొదలయ్యేనా..?

- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటనతో ఆశలు
- భూములు ఇచ్చిన రైతులకు డబ్బులు చెల్లింపు
- కాలువ తవ్వకాలకు మైనింగ్ అనుమతులు పెండింగ్
- సమస్యలు పరిష్కరిస్తే ముందుకు సాగనున్న పనులు



లావేరు మండలం కొత్తకొంకాం వద్ద తవ్వి వదిలేసిన కాలువలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మడ్డువలస జలాశయ రెండో దశ పథకాన్ని నిర్మించాలని 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 6, 2009లో రూ.57.87 కోట్లకు పరిపాలనా ఆమోదం కూడా తెలిపింది. జి.సిగడాం, పొందూరు, లావేరు, ఎచ్చెర్ల మండలాల్లోని 24,954 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దీంతో మొత్తం 21 గ్రామాలకు తాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. పథకం నిర్మాణ బాధ్యతలను విశాఖపట్నానికి చెందిన పి.జె.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టెండర్లలో రూ.47.3933 కోట్లకు దక్కించుకుంది. మార్చి 2, 2009న ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం పనిని 24 నెలల కాలంలో పూర్తి చేయాల్సి ఉంది. అంటే మార్చి 2, 2011 నాటికే పనులు పూర్తయి రైతులకు సాగునీరు అందించాల్సి ఉంది. ఒప్పంద కాలపరిమితులు పొడిగిస్తూ ప్రభుత్వం వరుసగా ఆరు పర్యాయాలు అవకాశం ఇచ్చింది. చివరిసారిగా కాలపరిమితిని జూన్ 30, 2018 వరకు పొడిగించింది. అధికారికి లెక్కల ప్రకారం 78.36 శాతం పనులు పూర్తయ్యాయి. మరో 21.64 శాతం పనులు మిగిలి ఉన్నాయి. ఒప్పందం విలువ రూ.47.393 కోట్లలో రూ.37.14 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం సంబంధిత నిర్మాణ సంస్థ పనులు నిలుపుదల చేసింది. దీంతో ప్రభుత్వం జూలై 8, 2020లో సంబంధిత నిర్మాణ సంస్థతో ఒప్పందాన్ని ముగించింది.

> **మడ్డువలస రెండో దశ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మడ్డువలస స్టేజ్-2 పనులు వెంటనే పూర్తి చేస్తామంటూ ప్రకటించిన నేపథ్యంలో ప్రాజెక్టు పనులపై ఆశలు రేకెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు మరోసారి ప్రాజెక్టుకు అడ్డంకిగా మారిన అంశాలతో పాటు కాలువ తవ్వకాలకు భూములు ఇచ్చిన రైతులకు డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితులతో ఒక నివేదిక పంపేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయిస్తే పనులు ముందుకు సాగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం దృష్టిసారిస్తే పెండింగ్ కాలువ తవ్వకాలు, ఇతర సాంకేతిక అంశాలూ పరిష్కారమై ప్రాజెక్టు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందనుంది.**

కొత్త నిర్మాణ సంస్థకు పనులు అప్పగింత

రిజర్వాయర్ పనులు చేపట్టిన పిజెఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఇప్పటివరకు 78.36 శాతం మేర పనులు పూర్తి చేసి వైదొలగింది. మిగిలిన 21.64 శాతం పనులు చేసేందుకు కొత్త నిర్మాణ సంస్థకు పనులు పనులు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇంజినీరింగ్ అధికారులు మిగిలిన పనులకు కొత్త రేట్లకు అనుగుణంగా అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం వాటికి ఆమోదం తెలిపి రూ.26.90 కోట్లను మంజూరు చేస్తూ 2022 ఏప్రిల్ 25వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. స్టేజ్-2లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన బిఎస్‌బి ఇన్‌ఫ్రా ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ రూ.23.83 కోట్లతో టెండర్లను దక్కించుకుంది.

కాంట్రాక్టు రద్దు తప్పదా?

మడ్డువలస పనులు చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ నిరాసక్తత కనబరుస్తున్నట్లు తెలిసింది. బిల్లులు వస్తాయో లేదోనన్న సందేహంతో వెనకడుగు వేస్తుండడంతో పనులు ముందుకు సాగడం లేదు. పది కిలోమీటర్ల మేర కాలువ తవ్వాల్సి ఉండగా నాలుగు కిలోమీటర్లు తవ్వారు. కాలువపై 250 స్ట్రక్చర్లు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్కటీ నిర్మించలేదు. కొత్తగా పనులు మొదలైన తర్వాత ఐదు శాతం మాత్రమే పూర్తయ్యాయి. ఒక ప్రభుత్వంలో పనులు చేపట్టిన నిర్మాణ సంస్థతో ఒప్పందాన్ని ఆ తర్వాత వచ్చిన కొత్త ప్రభుత్వం రద్దు చేయడం సాధారణంగా జరిగేదే. ఈ నేపథ్యంలో బిఎస్‌బి ఇన్‌ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీతో పనులు ఒప్పందం జరిగే అవకాశాలు ఉన్నాయన్న చర్చ నడుస్తోంది.

అడుగడుగునా అవాంతరాలే...

మడ్డువలస పనులను 2009లో ప్రారంభించి 2020 జూలై వరకు 78.36 శాతం జరిగాయి. రెండో దశ పూర్తి కావాలంటే మరో 21.64 శాతం పనులు పూర్తి చేయాలి. మిగిలిన పోయిన పనులను ప్రభుత్వం కొత్త నిర్మాణ సంస్థకు పనులు అప్పగించింది. 2023 ఏప్రిల్ 24న మడ్డువలస పున:ప్రారంభ పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత కూడా మందకొడిగానే సాగుతున్నాయి. ఇది చాలదన్నట్లు పనులకు రకరకాల ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పొందూరు మండలం వి.ఆర్ గూడెం, ధర్మపురం, వావిలపల్లిపేట, ప్రాంతాల్లో కాలువ తవ్వకాలకు బండరాళ్లు అడ్డురావడంతో వాటిని పేల్చి తొలగించాల్సి ఉంది.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- శివారు భూములకు సాగునీరందించాలి
- ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ
- ప్రారంభమైన జీపుజాతా



జెండా ఊపి జాతాను ప్రారంభిస్తున్న సూర్యనారాయణ

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ రైతు, కౌలురైతుసంఘం ఆధ్వర్యాన రెండు రోజుల పాటు చేపట్టే జీపుజాతాను మండలంలోని పూడివలసలో శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడింట రెండొంతుల వ్యవసాయం వర్షాధారమని, అదునుకు వర్షాలు పడక... వ్యవసాయం ముందుకు సాగక జిల్లా ప్రజలకు వలసబాట తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సహజసిద్ధమైన నీటి వనరులు పుష్కలంగా ఉన్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా వినియోగంలోకి రాలేదన్నారు. వంశధార, నాగావళి, మహేంద్రతనయ, బాహుదా వంటి జీవ నదులు, మరెన్నో ఊటగెడ్డలు, వాగుల్లో లభిస్తున్న నీరు వృథాగా సముద్రంలో కలిసిపోతోందన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు భూములకు నీరందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులు మరమ్మతులకు గురై నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయాయని, కాలువలో మట్టిపెల్లలు పడి, గుర్రపుడెక్కలు పెరిగి నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా ఉందన్నారు. నారాయణపురం వంటి పురాతన ప్రాజెక్టులూ రైతులకు సాగునీరు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుడి, ఎడమ కాలువలు పూడిక పేరుకుపోయి చివరి భూములకు నీరందడం లేదన్నారు. రైతులు ఎన్ని పర్యాయాలు ఆందోళన చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నా, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు తగినన్ని నిధులు కేటాయించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 సంవత్సర బడ్జెట్‌లో రూ.18,020 కోట్లు కేటాయించినా, అందులో శ్రీకాకుళం జిల్లాకు నామమాత్రపు కేటాయింపులే మిగిలాయన్నారు. పెండింగ్ ప్రాజెక్టులకు కనీసంగా రూ.రెండు వేల కోట్లు అయినా ఇచ్చి ఈ ఏడాది కొన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మొత్తం నీరందించడానికి ఇరిగేషన్ నిపుణులు చెప్పిన ప్రకారంగా రూ.పది వేల కోట్లు దశల వారీగా కేటాయించాలన్నారు. జిల్లాలోని నీటి వనరులను ఉపయోగించుకుని జిల్లాలో శాశ్వతంగా కరువు నివారించే అవకాశం ఉందన్నారు. జిల్లా రైతాంగం పెద్దఎత్తున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈనెల ఏడో తేదీన కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాలో పాల్గొని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కలిసిరావాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహనరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలమల రమణ, పోలాకి ప్రసాదరావు, భవిరి కృష్ణమూర్తి, కొత్తకోట అప్పారావు, పూడివలస సర్పంచ్ జరుగుల్ల కృష్ణారావు, కొత్తకోట అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

కుప్పిలి విద్యార్థులకు సప్లిమెంటరీకి అనుమతి

శ్రీకాకుళం : ఎచ్చెర్ల మండలం కుప్పిలి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ ఆరోపణలతో డిబార్ చేసిన ఐదుగురు విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. మార్చిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ఈ పరీక్షా కేంద్రంలో ఐదుగురు విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య డిబార్ చేశారు. ఈ ఘటనలో 14 మంది ఉపాధ్యాయులతో పాటు కుప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ సహాయకులను సస్పెండ్ చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమించడంతో సస్పెన్షన్లు, క్రిమినల్ కేసులను ఎత్తివేశారు. డిబార్ అయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, వారిని సప్లిమెంటరీ పరీక్షలకు అనుమతించాలని ప్రజా, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కోరారు. దీంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సమస్యను నివేదించారు. ఎట్టకేలకు శుక్రవారం ఈనెలలో నిర్వహించే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఫీజు కట్టడానికి అవకాశం ఇచ్చింది.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కలెక్టరేట్ వద్ద తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ల ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

తల్లీబిడ్డల సంరక్షణ కోసం నిరంతరాయంగా శ్రమిస్తున్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు (కెప్టెన్లు)కు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలను అమలు చేయాలని ఎపి తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఎం.దశరథరావు డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై యూనియన్ ఆధ్వర్యాన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. సిఐటియు నగర కన్వీనర్ ఆర్.ప్రకాశరావు ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలతో మారుమూల ప్రాంతాల్లో సమయంతో నిమిత్తం లేకుండా సేవలందిస్తున్నామన్నారు. తమ సేవలను ప్రభుత్వాలు గుర్తించడంలో నిర్లక్ష్యం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అరబిందో యాజమాన్యం పదేళ్లుగా అతి తక్కువ వేతనం చెల్లిస్తూ సమయపాలన లేని విధులను అప్పగించిందన్నారు. వారిచ్చే అరకొర వేతనంతో, పెరిగిన నిత్యావసరాలతో జీవనం సాగించడం కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం వాటా పిఎఫ్, ఇఎస్ఐని యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టప్రకారం వారాంతపు సెలవులు, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలని కోరారు. విధి నిర్వహణకు అవసరమైన సెల్‌ఫోన్ ఇస్తూ, నెలవారీ రీఛార్జి చేయాలన్నారు. ప్రమాద బీమా, ఎక్స్‌గ్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వాహనాల మరమ్మతులు చేయాలని, అందుకయ్యే సొమ్మును యాజమాన్యం ముందుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. వాహనాల సంఖ్యను బట్టి అదనపు, బఫర్ సిబ్బందిని నియమించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.రాజేశ్వరరావు, కె.కృష్ణంనాయుడు, ఎల్.రాంబాబు, పి.వెంకటరావు, ఎం.మణికంఠ, పి.అనంత్, ఎస్.రాజశేఖర్, బి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర దర్యాప్తుతో కేసుల ఛేదన

- పెండింగ్ ఎన్.బి.డబ్ల్యు త్వరితగతిన అమలు చేయాలి
- పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా
- ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి



మాట్లాడుతున్న ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సమగ్రమైన దర్యాప్తుతో ప్రాపర్టీ కేసులను ఛేదించాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో పెండింగ్ ఎన్.బి.డబ్ల్యు అమలు, ప్రాపర్టీ కేసులు, చైన్ స్నాచింగ్, వాహనాలు, ఆలయాల్లో దొంగతనాలు, ఆస్తి నేరాలు, దర్యాప్తుతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులపై పెండింగ్‌లో ఉన్న ఎన్.బి.డబ్ల్యుపై దృష్టిసారించి త్వరితగతిన అమలు చేయాలన్నారు. పలు కేసుల్లో నిందితులపై కోర్టు జారీ చేసిన ఎన్.బి.డబ్ల్యును పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్, వాటి వివరాలు, పెండింగ్‌కు గల కారణాలు తదితర అంశాలపై ఆరా తీశారు. మహిళలపై దాడులు, ఎస్‌సి, ఎస్‌టి, పోక్సో వంటి కేసుల్లో నిర్ణీత సమయంలో ఎవరిపై ఎన్.బి.డబ్ల్యు ఉన్నాయో గుర్తించి, వారి వ్యక్తిగత వివరాలు, చిరునామా, ఇతర ఆధారాలను గుర్తించి కోర్టులో హాజరుపరచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వారీ ఎన్.బి.డబ్ల్యు సంఖ్య తగ్గించేందుకు ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా జిల్లా, రాష్ట్ర పరిధిలో ఎగ్జిక్యూటివ్ చేయాలని ఆదేశించారు. సమగ్రమైన దర్యాప్తుతో ప్రాపర్టీ కేసులు త్వరితగతిన ఛేదించి, ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని దిశానిర్దేశం చేశారు. ప్రాపర్టీ గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల నమోదు, దర్యాప్తు, పెండింగ్, కేసుల దర్యాప్తులో సాధించిన పురోగతి, నిందితులపై అరెస్టుపై ఆరా తీశారు. అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పురోగతి సాధించాలన్నారు. నేర ప్రవృత్తి తరహా విధానాన్ని బట్టి నేరస్తులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టి, ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ప్రత్యేక బృందాలతో పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తులు వారి జీవన విధానం, కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలన్నారు. కాన్ఫరెన్స్‌లో డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు కోటేశ్వరరావు, నేతాజీ పాల్గొన్నారు.

నేడు, రేపు బారువ బీచ్ ఫెస్టివల్



ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - సోంపేట

ఈనెల 3, 4 తేదీల్లో నిర్వహించే బారువా బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బారువ బీచ్ ఫెస్టివల్స్‌పై జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్పోర్ట్స్ ఏర్పాట్లపై చర్చించారు. పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి చర్చించారు. బీచ్ అంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా తూర్పు తీరంలో ఆణిముత్యంలా వెలిగిపోతున్న బీచ్‌ల్లో బారువ బీచ్ ఒకటి అని అన్నారు. ప్రకృతి సౌందర్యం, ప్రశాంతత, చారిత్రక ప్రాధాన్యం కలగలిపిన ఈ బీచ్ వందేళ్ల నౌక అవశేషాలను దాచుకున్న రహస్య గుట్టుగా ఉందన్నారు. ప్రజలకు ఉత్సాహాన్నిచ్చేలా ఆటలు, వినోద కార్యక్రమాలు, రుచుల పండగతో ఈ ఉత్సవాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దామన్నారు. బీచ్ పక్కనే ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫుడ్ కోర్టులో స్థానిక రుచులు, సముద్ర ఆహార వంటకాలు అందుబాటులో ఉంచామన్నారు. పిల్లలు, కుటుంబాల కోసం రోలర్ రైడ్స్, క్రీడా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశామని చెప్పారు. బీచ్ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చేందుకు వాలీబాల్, శాండ్ ఆర్ట్, ట్రెజర్ హంట్ వంటి ఆటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆలివ్ రిడ్లే తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెట్టారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్‌డిఒలు కె.సాయిప్రత్యూష, జి.వెంకటేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ జెడి త్రినాథస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అనిత, ఉద్యానశాఖ అధికారి ప్రసాద్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలన

బారువ తీరంలో బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ శుక్రవారం పరిశీలన చేశారు. రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమీక్షించారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరాడ చంద్రమోహన్, జి.కె నాయుడు, ఎం.నాగేశ్వరరావు, ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లాలో 56 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరు కానున్న 21,571 మంది విద్యార్థులు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలపై సంబంధిత అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 56 పరీక్షా కేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ గ్రూపుల నుంచి 21,571 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఫస్టియర్ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకెండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలన్నారు. విద్యార్థులకు ఏ విధమైన అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా బస్సులు నడపాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఉండాలన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఒఆర్ఎస్, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు సెల్‌ఫోన్లు వాడరాదన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై ఆర్ఐఒ దుర్గారావు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, అదనపు ఎస్‌పి శ్రీనివాసరావు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ఆర్.సురేష్ కుమార్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అనిత, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 13 గొర్రెలు మృతి



సోంపేట : పిడుగుపాటుకు 13 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని పాలవలస పంచాయతీ కుమ్మరిపాడులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. కుమ్మరిపాడుకు చెందిన గొర్రెల పెంపకందారుడు కాళ్ల మన్మథరావుకు వంద గొర్రెలు ఉన్నాయి. వాటిని మేతకు తీసుకెళ్లి సాయంత్రం సమీప పొలంలో మంద వేశాడు. గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవగా, గొర్రెల మంద సమీపంలో పిడుగు పడింది. పిడుగు పడిన చోటుకు సమీపంలో ఉన్న 13 గొర్రెలు మృతి చెందాయి. శుక్రవారం వేకువజామున మన్మథరావు చూసేసరికి గొర్రెలు చనిపోయి ఉండడంతో భోరుమన్నాడు. వీటి విలువ రూ.1,30 లక్షలు ఉంటుందని అంచనా. ప్రభుత్వం ఆదుకోవాలని మన్మథరావు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఈదురుగాలులకు కూలిన చెట్లు



జూనియర్ కళాశాల వద్ద రహదారికి అడ్డంగా పడిన చెట్టు

ప్రజాశక్తి - ఆమదాలవలస

ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలి జన జీవనం ఆతలాకుతలమైంది. పట్టణంలోని జూనియర్ కాలేజ్ వద్ద ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలిపోవడంతో వాహనాలు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పట్టణ శివారున ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన 15వ వార్డులోని పాతినవారి వీధిలో చెట్లు కూలాయి. గణేష్ నగర్‌లో ఆర్ అండ్ బి కార్యాలయ గోడ కూలడం, రావికంటిపేటలో రెండు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. మండలంలోని బొబ్బిలిపేటలో రహదారిపై చెట్లు కూలడంతో ఉదయం తొమ్మిది గంటల వరకు ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. సర్పంచ్ గొండు రమణ ఆధ్వర్యంలో చెట్లను నరికి తొలగించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో నిమ్మతొర్లాడ, చేపేనపేట, కొరపాం తదితర గ్రామాల్లో ఈదురుగాలులకు చెట్లు కూలడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్నిచోట్ల ఉదయం ఏడు గంటలకు మరికొన్ని చోట్ల మధ్యాహ్నం రెండు గంటలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు. పురపాలక సంఘంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి సరఫరాను పురపాలక సంఘ అధికారులు నిలిపివేశారు.


అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి

ప్రజా ఫిర్యాదుల అర్జీలకు ప్రాధాన్యత

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

పలాస: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ప్రజలు వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియజేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక ద్వారా పంపించాలని తెలిపారు.


భూమిపూజ చేస్తున్న విప్ అశోక్

ఇరిగేషన్ పనులకు భూమి పూజ

ప్రజాశక్తి– ఇచ్ఛాపురం

నియోజకవర్గంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు అవసరమైన ఇరిగేషన్ పనులు చేపట్టేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇన్నీసుపేట, పద్మపురం గెడ్డ అభివృద్ధికి రూ.29 లక్షలతో చెక్‌డ్యాం పనులకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ పనులపై కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ రమణారావు, ఎఇ మధుసూదన పానిగ్రాహీ, టిడిపి నాయకులు దక్కత ఢిల్లీరావు, సహదేవ్ రెడ్డి, ఎల్.పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, సారథి, శంకర నారాయణ, పైల వాసు, సత్యం, దుంగు కుబేరు, ఇరిగేషన్ సిబ్బంది రాజు, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఒ

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

ఆమదాలవలస: గ్రామాల్లో అపరిశుభ్రతను తొలగించి పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి. రమణ అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కులపేట పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు వర్మీకంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. సెకండ్ లెవెల్ సెగ్రిగేషన్‌పై తగు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కాగితాలు, లోహాలు తడి చెత్త, పొడి చెత్త వంటి వాటిని వేరువేరుగా చేసి వర్మీ కంపోస్ట్‌ను తయారు చేయాలన్నారు. కార్యదర్శి విక్రమ్, వ్యవసాయ సహాయకులు జగదీశ్వరరావు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న అధికారులు

సర్పంచ్ పోరాటంతో లబ్ధిదారులకు న్యాయం

ఎనిమిది మంది పింఛన్లు అందజేత

కోటబొమ్మాళి: అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి గడిచిన మూడు నెలలగా సాకులు చెప్పి అర్హులైన వృద్ధులకు పింఛను ఇవ్వకుండా నిలుపుదల చేసిన అధికారులకు సర్పంచ్ నిలదీయటంతో సమాధానం చెప్పలేక శుక్రవారం ఆ ఎనిమిది మంది వృద్ధులకు పింఛను అందజేశారు. మండలం కమలనాభపురానికి చెందిన దువ్వారపు అప్పన్న, కర్రి లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మొజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మారావు, నెయ్యిల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు మూడు నెలలుగా అధికారులు ఇవ్వలేదు. దీంతో గ్రామ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, మండల వైసిపి అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్రాజు వైసిపి నాయకులతో కలిసి అధికారులకు పింఛను ఎందుకు ఇవ్వటం లేదో తమకు చెప్పాలని గట్టిగా నిలదీయటం, గురువారం సర్పంచ్, వైసిపి నాయకులు డిప్యూటీ ఎంపిడిఒ ఛాంబర్‌లో లబ్ధిదారులతో కలిసి బైటాయించటంతో చేసిదిలేక శుక్రవారం పింఛన్లను అందజేస్తామని చెప్పి అందజేశారు. దీంతో లబ్ధిదారులు సర్పంచ్‌కు, నాయకులకు అభినందనలు తెలిపారు.

సొంత లాభం కొంత మానుకుని..

కవిటి: సొంతలాభం కొంత మానుకుని పొరుగువారికి సాయపడవోయ్ అన్న గురజాడ కవితకు నిలువెత్తు నిదర్శనం ఆ కుటుంబం. తమ సంపాదనలో కొంత మొత్తం దైవ కార్యక్రమాలకు కేటాయిస్తూ అధిక మొత్తం పేద విద్యార్థుల చదువుకు ఖర్చు చేస్తున్న ఇందిరాదేవి కుటుంబం ఎంతోమందికి ఆదర్శమని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్ అన్నారు. శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇందిరాదేవి, చింతామణి కుమార్, చిన్నారి స్నిగ్ధ శుక్రవారం కవిటి చింతామణి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం 10 మంది పేద విద్యార్థుల చదువు కోసం రూ.3,80,000 అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేవలం ఆర్థిక సమస్యల కారణంగా ప్రతిభ కలిగిన విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే లక్ష్యంతో చింతామణి ట్రస్ట్ పనిచేస్తున్నట్టు తెలిపారు. దీనికి ఆర్థికసాయం అందిస్తున్న ఇందిరాదేవి, చింతామణి కుమార్ చిరస్మరణీయులన్నారు. వారి మంచి మనసుకి దేవుడి తోడు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆరింగి మధు, బెందాలం వెంకటేశ్వర రావు, ఆరింగి కృష్ణారావు, పాండవ చంద్రశేఖర్, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరింగి త్రివిక్రమ రావు, బెందాలం మల్లేశ్వరరావు, బెందాలం రంగారావు, తెప్పల మోహనరావు, గొరకాల మోహనరావు, ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


నగదు అందిస్తున్న ఇందిరాదేవి, స్నిగ్ధ

కూలిన బాహుదా రోడ్డు వంతెనకు రెండేళ్లు

కొత్త వంతెన నిర్మాణానికి ఇంకెన్నాళ్లు?

ప్రజాశక్తి– ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, మండలంలోని రాకపోకలకు అత్యంత కీలకమైన బాహుదా నదిపై రోడ్డు వంతెన కుప్ప కూలి రెండేళ్లు పూర్తయింది. ఇచ్ఛాపురంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ దేవత ఉత్సవాలు సందర్భంగా 2023 మే 3న భారీ వాహనం వంతెన మీదుగా వెళ్తడంతో ఒక్కసారిగా కుప్పకూలింది. కీలకమైన రోడ్డు వంతెన కుప్ప కూలడంతో రాకపోకలు స్తంభించాయి. సోంపేట, పలాస, ఒడిశా, పాత్రపురం గ్రామాల నుంచి ఇచ్ఛాపురంలో ప్రవేశించే అన్ని రకాల వాహనాల రాకపోకలు స్తంభించాయి. ప్రధానమైన రోడ్డు వంతెన కావడంతో అనేకమంది ఇబ్బందులు పడ్డారు. అధికార యంత్రాంగం చొరవ తీసుకుని తాత్కాలికంగా బెల్లుపడ, అచ్చంపేట మీదుగా క్రీడా మైదానం మీదుగా ఇచ్ఛాపురంలో రాకపోకలకు అవకాశం కల్పించారు. అప్పటి వైసిపి నేతలు యుద్ధ ప్రాతిపదికన వంతెన సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లడంతో కూలిన వంతెన స్థానంలో తాత్కాలికంగా చిన్న వాహనాలు రాకపోకలు సాగించే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. కేవలం ఆటో, కారు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకున్నారు. కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో కొత్త వంతెన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరైందని అప్పటి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసినప్పటికీ టెండర్లు ఖరారు కాకుండా ఎలా శంకుస్థాపన చేస్తారని మీడియా ప్రశ్నించింది. ప్రభుత్వం తమదేనని, టెండర్లు ఖరారు చేసుకొని వీలైనంత త్వరగా కొత్త వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే నేటివరకు కొత్త వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు కదా.. మంజూరైన నిధులు కూడా వెనక్కి వెళ్లిపోయినట్లు వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇచ్ఛాపురం వాసులకు కొత్త వంతెన నిర్మాణంపై ఆశలు చిగురించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా కొత్త వంతెన ఊసుకు లేదు. కూలిన వంతెన స్థానంలో తాత్కాలికంగా నిర్మించిన రాళ్ల వంతెన ఉండడం వల్ల ఇచ్ఛాపురంలో అన్ని వ్యాపార కార్యకలాపాలు మీద తీవ్ర ప్రభావం చూపించిన వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటికే వంతెన నిర్మాణంలో మంచి దిట్ట అని పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ చొరవ తీసుకుని కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రెండేళ్ల కితం వంతెన కూలిన సమయంలో ఎమ్మెల్యే అశోక్‌తో పాటు అప్పటి ఎంపీ కె.రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. ఇప్పుడు ఇద్దరి స్థాయి పెరిగింది. ఒకరు ప్రభుత్వ విప్ హోదాలో, మరొకరు కేంద్ర మంత్రి హోదాలో ఉన్నారు. ఈ సమయంలో ఇద్దరూ చొరవ తీసుకుని కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇచ్ఛాపురం వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.


కూలిన బాహుదా రోడ్డు వంతెన (ఫైల్)


బాహుదా నదిపై తాత్కాలిక మార్గం

కిడ్నీ వ్యాధితో ఇంటర్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి– పొందూరు

మండలం కేసవ దాసుపురానికి చెందిన లింగాల కిషోర్(16) కిడ్నీవ్యాధితో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ప్రస్తుతం ఎచ్చెర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కిషోర్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యపరీక్షలు నిర్వహించగా రెండు కిడ్నీలు పూర్తిగా పాడైనట్లు గుర్తించారు. పేద కుటుంబం కావడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించలేక కెజిహెచ్‌కు తరలించారు. రెండు కిడ్నీలు పని చేయకపోవడంతో పరిస్థితి విషమించి మృతి చెందాడు. కిషోర్ ముందు నుంచి కంటి సమస్యతో బాధపడుతున్నాడు. 10వ తరగతి లోలుగు జెడ్‌పి పాఠశాలలో చదివాడు. కుమారుడు మృతితో తల్లిదండ్రులు సుజాత, రాజు కన్నీరుమున్నీరయ్యారు. చలాకీగా ఉండే కిషోర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


కిషోర్ (ఫైల్)


కారుని ఢీకొట్టిన లారీ

తృటిలో తప్పిన ప్రమాదం

కారును అర కిలోమీటరు తోసుకొచ్చిన లారీ

ప్రజాశక్తి– రణస్థలం

మండల కేంద్రం, 16వ నంబర్ జాతీయ రహదారి, జె.ఆర్.పురం పోలీసుస్టేషన్ ఎదురుగా శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామతీర్థం జంక్షన్ నుంచి పోలీసుస్టేషన్ వరకు విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వైపు వస్తున్న కారుని కారు వెనుక నుంచి వస్తున్న ట్యాంకర్ లారీ సుమారు అర కిలోమీటరు తోసుకుని వచ్చింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ చిన్న గాయం కూడా తగలకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే విశాఖపట్నం నుంచి నలుగురు పెద్దవాళ్లు, చిన్న అమ్మాయి కలిసి ఐదుగురు చల్లవానిపేట కారులో వెళ్తున్నారు. అయితే విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వైపు ఆయిల్ ట్యాంకర్ లోడుతో వస్తున్న లారీ ముందు వెళ్తున్న కారుని ఢీకొనడంతో కారు అడ్డంగా తిరిగిపోయింది. లారీ డ్రైవర్ గమనించకుండా అరకిలోమీటర్ వరకు కారుని తోసుకుని వచ్చేశాడు. అయితే రోడ్డుపై బస్‌స్టాప్‌లో ఉన్న ప్రయాణికులు లారీ ఆపాలని పెద్దపెద్ద కేకలు వేయడంతో లారీ అపి డ్రైవర్ లారీ ఎందుకు అపుతున్నారని ప్రశ్నించారు. లారీ డ్రైవర్ కిందకు దిగి చూసి ఆశ్చర్యపోయారు. కారుని ఢీకొట్టిన విషయం లారీ డ్రైవర్ గమనించ లేదు. లారీ ఢీకొట్టిన కారు బోల్తా పడకుండా రావడంతో కారులో ఉన్న వారు ప్రాణాలతో బయటపడ్డారు. కారు బోల్తా పడి ఉంటే కారులో ఉన్న వారందరూ మృతి చెంది ఉండేవారు. ఈ ప్రమాదం జరగడంతో కారులో ప్రయాణిస్తున్న వారు షాక్‌కు గురై చాలా సమయం షాక్‌లో ఉండిపోయారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పిల్చుకున్నారు. స్థానిక పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ నియంత్రించారు.

రామిరెడ్డి గొప్ప దార్శనికుడు

ప్రజాశక్తి– శ్రీకాకుళం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక నాయకులు, పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు స్వర్గీయ దాచూరి రామిరెడ్డి గొప్ప దార్శనికుడని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో ఆయన వర్ధంతి కార్యక్రమం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ రామిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమం కోసం 14 ఏళ్ల సర్వీసును వదులుకున్నారని గుర్తు చేశారు. నిరాడంబరంగా జీవితాన్ని కొనసాగించారన్నారు. జీవితాన్ని ఉద్యమానికి త్యాగం చేశారని, ఉపాధ్యాయులకు రీ గ్రూప్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం సాధించడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. యుటిఎఫ్ నిర్మాణంలోను, దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యమం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్మాణంలోను ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నాజీరావు, జిల్లా కార్యవర్గసభ్యులు ఎల్. కోదండరామయ్య, రెడ్డి త్రినాధరావు, విశ్వనాథరావు, పి.సురేష్ కుమార్, బి.తౌడు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి వర్ధంతి యుటిఎఫ్ నందిగాం మండలశాఖ అధ్యక్షులు కె.కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు హాజరై రామిరెడ్డి యుటిఎఫ్ అధ్యక్షులుగా ప్రభుత్వ విద్యకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వై.గణపతిరావు, గణపతిరావు, మండల కార్యదర్శి బి.చిన్నవాడు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం : నివాళ్లర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ వెంకటేష్

రీ సర్వే సక్రమంగా నిర్వహించాలి

పలాస: పైలట్ స్కీంలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే సక్రమంగా నిర్వహించాలని ఆర్‌డిఒ జి.వెంకటేష్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రీసర్వేపై పలాస డివిజన్ పరిధిలో ఉన్న తహశీల్దార్లు, సర్వేయర్లు, విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఎస్‌ఒపి ప్రకారం ఎటువంటి తప్పులు లేకుండా సర్వే చేయాలన్నారు. రీ సర్వే చేసే సమయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వేలో భాగంగా సబ్ డివిజన్ చేయాలన్నారు. గతంలో ఉన్న విధానాలు, నూతన విధానాలపై అవగాహన కల్పించారు. తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, వివిధ మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

పలాస: డాక్టర్ కణితీన్ ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ పైల జవహర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమన ఐటిఐలో రెండు సంవత్సరాలకు చెందిన కోర్సులు ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రిషియన్ సివిల్, డ్రాఫ్టన్ సివిల్, ఒక సంవత్సరానికి చెందిన కోర్సులు డీజిల్ మెకానిక్, వెల్డర్, కోపా కోర్సులు ఉన్నాయన్నారు. ఆసక్తిగత అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

విద్యుత్ సరఫరా నిలుపుదల

పాతపట్నం: పట్టణ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు లైన్ల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్‌శాఖ డిఇఇ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉగ్రవాద చర్యలను ముక్తకంఠంతో ఖండించాలి

'కలిసి నడుద్దాం' ర్యాలీలో వక్తలు


ప్రజావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

ప్రజాశక్తి– శ్రీకాకుళం

పెహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ శ్రీకాకుళంలో ప్రజావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఏడురోడ్ల జంక్షన్ నుంచి కృష్ణాపార్క్, డే నైట్ మీదుగా కోడిరామ్మూర్తి స్టేడియం వరకు సాగింది. ర్యాలీలో డాక్టర్లు, లాయర్లు, కవులు, రచయితలు, పెన్షనర్లు, జెసిఎస్ మానవతా మహిళా సంఘాలు, విద్యార్థి సంఘం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉగ్రవాదం నశించాలి, మతసామరస్యం వర్ధిల్లాలి, యుద్ధం వద్దు, శాంతిముద్దు, జాతీయ సమైక్యత వర్ధిల్లాలి వంటి నినాదాలతో ర్యాలీ సాగింది. తొలుత ఉగ్రదాడిలో మరణించిన వారి స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఒక నిమిషం మౌనం పాటించారు. ర్యాలీని ఉద్దేశించి ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.సుధీర్ మాట్లాడుతూ ఉగ్రవాదం దేశ ప్రజల మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని, అభివృద్ధికి ఆటంకం అన్నారు. ప్రభుత్వం ఉగ్రవాదులను కట్టడి చేసి కఠినంగా వ్యవహరించాలని కోరారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఉగ్రవాదానికి మతం రంగు పులమకూడదన్నారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ జామి భీమశంకరం, ప్రొఫెసర్ శ్రీ విష్ణుమూర్తి మాట్లాడుతూ ఉగ్రవాదం పిరికిపంద చర్యని, అమాయక పర్యాటకుల్ని కాల్చి చంపడం హేయమైన చర్యన్నారు. ర్యాలీకి ప్రజావేదిక తరపున కేతవరపు శ్రీనివాస్ నాయకత్వం వహించారు. బి.కృష్ణమూర్తి, ఎం.ప్రభాకరరావు, ఎస్.కిషోర్ కుమార్, కె.నాగమణి, ఉషారాణి, ఆర్మల్ డాక్టర్ ఆర్.మల్లేశ్వరరావు, జోగినాయుడు, వెంకటేశ్వరరావు, డాక్టర్ అదీబ్ హసన్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మహీబుల్లా ఖాన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

ప్రజాశక్తి– శ్రీకాకుళం రూరల్

ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ఒక కుటుంబాన్ని కాపాడాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ ఇన్ డాక్టర్ ఎం.భారతి లక్ష్మి అన్నారు. మండలంలోని నైరా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో విద్యార్థులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాము రక్తదానం చేస్తూ తమ కుటుంబ సభ్యులను కూడా రక్తదానం చేసేలా చూడాలన్నారు. రక్తదానం వలన ఆరోగ్యం మెరుగవడమే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి సహాయం చేసిన భాగ్యం కలుగుతుందన్నారు. 90 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం దాతలకు అసోసియేట్ ఇన్ అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ వి.శ్రీనివాసరావు, అగ్రికల్చర్ స్టాటిస్టిక్స్ ప్రొఫెసర్ అండ్ యూనివర్సిటీ హెడ్ డాక్టర్ ఎల్.సూర్యనారాయణ, జనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ ప్రొఫెసర్ అండ్ హెడ్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పి.చైతన్య, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ ఎస్.గోవిందరావు, డాక్టర్ బి.స్పందన, కళాశాల ప్రొఫెసర్లు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న వాలంటీర్లు


బహుమతులు అందజేస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

విజేతలకు బహుమతుల పంపిణీ


ప్రజాశక్తి– పలాస

క్రికెట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బహుమతులను పంపిణీ చేశారు. నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పెంటిబద్ర క్రికెట్ మైదానంలో గత వారం రోజులుగా జరుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం ఫైనల్ మాచ్ నిర్వహించారు. 16 జట్లు తలపడగా టోర్నమెంట్‌లో ఫైనల్‌కు సూదికొండ, మోగిలిపాడు జట్లు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో మోగిలిపాడుపై సూదికొండ విజయం సాధించి విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుచుకుంది. మొగిలిపాడు ద్వితీయ బహుమతి సొంతం చేసుకుంది. టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న క్రీడాకారులకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బత్తిన హేమేశ్వరరావు, వైసిపి పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి, క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.


ప్రతి నీటిచుక్కా ఒడిసిపట్టాలి

ప్రజాశక్తి– కవిటి

వర్షించే ప్రతి నీటిచుక్కా ఒడిసి పట్టుకోవాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మండలం కరాపాడులోని ఊర చెరువులో ఎన్.ఆర్.జి.ఎస్ నిధులు రూ.8 లక్షలతో అభివృద్ధి పనులు శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో వర్షించే ప్రతి చినుకు మన భవిష్యత్‌కు అవసరమని, దాని సంరక్షణ అందరి బాధ్యతన్నారు. ముఖ్యంగా నీటి సంరక్షణ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మణిచంద్ర ప్రకాష్, రంగా రౌలో, బాసుదేవ్ రౌళో, సంతోష్ పట్నాయక్, కడియాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


చెరువు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్

పైడిగాం ప్రాజెక్టును పునరుద్ధరించాలి


పైడిగాం ప్రాజెక్టును పరిశీలిస్తున్న ప్రతినిధులు

ప్రజాశక్తి– సోంపేట

మండలంలోని పైడిగాం ప్రాజెక్టును తక్షణమే పునరుద్ధరించి, రానున్న ఖరీఫ్‌కు సాగునీరు అందించాలని స్థానిక రైతులు, మానవ హక్కుల వేదిక ప్రతినిధులు, బి.సి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారంతా కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మానవహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. జగన్నాథరావు మాట్లాడుతూ పైడిగాం వంటి చిన్ననీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 1963లో కట్టిన ఈ ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీలకతీతంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టును తక్షణం పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, పల్లి హరిశ్చంద్ర, నాగేశ్వరరావు, ధర్మాన రమణ , బిసి సంఘం న్యాయ సలహాదారు చౌదరి లక్ష్మణరావు పాల్గొన్నారు.

తెంబూరులో గ్రామదేవత ఉత్సవాలు

పాతపట్నం: మండలంలోని తెంబూరులో ఐదు రోజులు జరిగే శ్రీ చింతల పోలమ్మ తల్లి గ్రామదేవత ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామం మొత్తం అమ్మవారిని పగటి వేషాలతో, మంగళ వాయిద్యాలతో, మహిళల కోలాటం నాట్యాలతో ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బోయిన చంద్రమౌళి, మిశ్రో నూతన్ కుమార్, దొడ్ల ఫల్గుణరావు, పురోహితులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

బిటి రహదారులకు నిధుల మంజూరు

ఆమదాలవలస: నియోజకవర్గంలోని మూడు గ్రామాలకు బిటి రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. నాబార్డు ఆర్‌ఐడిఎఫ్ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ నిధులు మంజూరుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఆమదాలవలస మండలం సిఎస్‌పి రహదారి నుంచి బొబ్బిలిపేట మీదుగా వెదుళ్లవలస బిటి రహదారికి రూ.1.80 లక్షలు, పొందూరు మండలం తాడివలస మీదుగా గండ్రేడు బిటి రహదారికి రూ.80 లక్షలు, సరుబుజ్జిలి మండలం పెద్దమతలబు పేట నుంచి చిన్నమతలబుపేట బిటి రహదారికి రూ.60 లక్షలు మంజూరైనట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

సమన్వయంతో పూర్తి చేయాలి

పొందూరు: ప్రభుత్వ పాఠశాలలు తెరిచే సమయానికి సకాలంలో ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను అందించే బాధ్యతను సమన్వయంతో పూర్తిచేయాలని ఎంఇఒలు జి.శ్రీరాములు, పి.రాజారావు అన్నారు. మండల కేంద్రంలో ఎంఆర్‌సి కార్యాలయంలో విద్యా మిత్ర కిట్ల పంపిణీపై ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌ఎంటిలు, పిటిఐలతో సమీక్ష నిర్వహించారు. ఈ కిట్ల పంపిణీలో ఎంఇఒలతో పాటు ప్రతిఒక్కరూ మండల కమిటీ సభ్యులేనన్నారు. వచ్చిన కిట్లను అందుకోవడం నుంచి కిట్లు మండలంలో చివరి విద్యార్థికి అందేవరకు కమిటీలో ప్రతిఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఒ

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి– కొత్తూరు

మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీకి చెందిన కోగాను పద్మ అనే మహిళకు చెందిన పురిల్లు అగ్ని ప్రమాదంలో శుక్రవారం ఉదయం కాలి బూడిదైంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక అధికారి ఎన్.బుచ్చోడు శకటంతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఇంట్లో దీపం పెట్టి ఉపాధి పనికి ఆమె వెళ్లడంతో ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఆమె కూలి పని చేసుకుని సంపాదించిన నగదు సుమారు రూ.50 వేలు, బట్టలు, ఇంట్లో సామాన్లు కాలి పోయాయి. సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు తక్షణ సహాయం కింద ఆమెకు రూ.పదివేలు నగదు, బియ్యం బస్తా అందజేశారు. ఈయనతో పాటు లోతుగెడ్డ జనార్దనరావు, గండివలస ధర్మారావు ఉన్నారు.


అగ్నికి ఆహుతవుతున్న పూరిల్లు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వరరావు

ఐతమ్‌లో నూతన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి– టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌ఇ విభాగంలో హెచ్‌ఒడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఏగిరెడ్డి రమేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తిప్పాన చలపతిరావు, బెందాలం విజయ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ గంగు విజయ్ కుమార్‌లు నూతనంగా రచించిన 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు శుక్రవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. సిఎస్‌ఇ, సిఎస్‌ఎం, సిఎస్‌టి, ఇసిఇ కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్న వారికి ఈ నూతన పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాస రావు, డాక్టర్ డి.శ్రీరాములు రచయితలను అభినందించారు.

విగ్రహాల ధ్వంసం

ప్రజాశక్తి– కొత్తూరు

మండలంలోని కర్లమ్మ పంచాయతీ నేతాజీనగర్ కాలనీలో ఉన్న ఆంజనేయుని విగ్రహం వద్ద వున్న ఆంజనేయ, లక్ష్మి, వినాయక విగ్రహాలను గురువారం రాత్రి ఆకతాయిలు ధ్వంసం చేసిన విషయాన్ని స్థానికులు చూసి గుర్తించారు. వెంటనే స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందివ్వడంతో పాతపట్నం ఇన్‌ఛార్జి సిఐ వి.రామారావు, ఎస్‌ఐ మహమ్మద్ అమీర్ అలీ, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆకతాయిల తీరుపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు చేపడతామన్నారు.


తాబేళ్లను విడిచిపెడుతున్న అటవీశాఖ అధికారులు

తాబేళ్ల సంరక్షణ తప్పనిసరి

ప్రజాశక్తి- కవిటి

ఆలీవ్ రిడ్లే సముద్ర తాబేళ్ల సంరక్షణ అటవీశాఖ ధ్యేయమని అటవీశాఖ సెక్షన్ అధికారి ఆర్.రాఘవయ్య అన్నారు. మండలం కపాసుకుద్దిలో అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన సముద్ర తాబేలు సంరక్షణ కేంద్రాన్ని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాఘవయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అటవీశాఖ, ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఘవయ్య చేతులమీదగా 560 తాబేలు పిల్లలను సురక్షితంగా సముద్రంలోకి విడిచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సముద్ర తాబేళ్లు అంతరించే దశలో ఉండగా అటవీశాఖ ట్రీఫౌండేషన్ వాటి సంరక్షణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా తాబేళ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన హ్యాచర్లకు, రక్షణదళ సభ్యులకు మత్స్యకారులు సహకరించాలని కోరారు. సముద్ర తాబేళ్లతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని, కాబట్టి వాటి సంరక్షణ మన బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవికుమార్, కోడ దేవరాజు, రక్షణదళ సభ్యులు వల్లభరావు, ధర్మరాజు, కుమార స్వామి, స్థానిక యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

జాతీయ ఆఫీసు బేరర్‌గా జోహార్‌ఖాన్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం


అవార్డ్ అందుకుంటున్న జోహార్‌ఖాన్

స్థానిక జ్ఞాన భారతి విద్యా సంస్థలో మైక్రోసాఫ్ట్ హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్ స్థాపనకు చేసిన కృషికిగాను, కార్టర్ బ్లాంచే జాతీయ ఆఫీస్ బేరర్‌గా పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్ ప్రత్యేక అవార్డు అందుకున్నారు. రానున్న నూతన సాంకేతిక విప్లవంతో కూడిన యుగానికి అనుగుణంగా విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందుకు జి.20 దేశాల్లో హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో 986 జిల్లాల్లో ప్రతీ జిల్లాకు సిబిఎస్ఇ పాఠశాలలను ఎంపిక చేశారు. మైక్రోసాఫ్ట్. గ్లోబర్ ట్రైనర్. 'మైక్రోసాఫ్ట్ ట్యాగ్ కార్టే బ్లాంచ్ హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశారు. అందులో భారతదేశంలో 50 సిబిఎస్ఇ పైలట్ పాఠశాలల్లో ఈ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయగా అందులో జ్ఞాన భారతి పాఠశాల కూడా ఒకటి కావడం ఉత్తరాంధ్రకు, ఉత్కలాంధ్రకు దక్కిన ప్రత్యేక గౌరవమన్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన సదస్సుకు జోహార్ ఖాన్ హాజరయ్యారు. ఈ సదస్సులో టాగ్ కార్టే బ్లాంచ్ ప్రతినిధులు జోహార్ ఖాన్‌కు ఆఫీస్ బేరర్ జాతీయ అవార్డు- 2025' అందించారు. మైక్రోసాఫ్ట్ .. ట్యాగ్ కార్టే బ్లాంచ్ నూతన యుగం విద్యా లక్ష్యాలను, ఆశయాలను డిజిటల్, కృతిమ మేథ విద్యను ముందుకు తీసుకెళ్లడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నందుకు జోహార్ ఖాన్‌కు ప్రత్యేకంగా అభినందించారు.

మైనార్టీలకు ఫైనాన్స్ కార్పొరేషన్ రుణం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లాలో అర్హులైన మైనారిటీ వర్గాల లబ్ధిదారులకు ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీపై రుణాలు అందజేయనున్నట్టు జిల్లా మైనార్టీ విభాగం ఇడి పెన్‌వి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శికులకు వివిధ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు. అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు 21 నుంచి 55 ఏళ్ల మధ్య వయసు ఉండాలన్నారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంత లబ్ధిదారులకు రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో ఉండే వారికి రూ.2లక్షల వరకు ఉండాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్ కార్డుతో, దగ్గరలోని మీసేవా కేంద్రంలో https: //apobmms. apcfss.in వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. దరఖాస్తుదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కమ్యూనిటీ, ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించి ఇంటర్వ్యూ సమయంలో పూర్తి నకలు అందజేయాలన్నారు. మండల, మునిసిపాలిటీ, కార్పోరేషన్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 98499 01160, 79950 87037 మొబైల్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి- మందస

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలు అద్భుతాలు సాధిస్తున్నాయని, అందుకు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాలే నిదర్శనమని కొత్తపల్లి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎస్. గణేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పాఠశాలలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తపల్లి, అనంతపురం, ముకుంధపురం గ్రామాల్లో పిఎంసి ఛైర్మన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పర్యటించి కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పిఎంసి ఛైర్‌పర్సన్ ప్రతినిధి కె. తిరుపతి, ఉపాధ్యాయులు గవ్వ. భీమారావు, ఎస్.కిరణ్ కుమార్, ఎం. చిత్రసేను, బి.రమేష్, విద్యార్థులు, స్థానిక పెద్దలు పాల్గొన్నట్టు పేర్కొన్నారు.

వన్‌దన్ వికాస కేంద్రం ద్వారా జీడిపిక్కల సేకరణ

ప్రజాశక్తి- మందస

ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో పంటలను ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేసుకోవడానికి మంజూరు చేసిన వన్‌దన్ వికాస కేంద్రం ద్వారా జీడిపిక్కల సేకరణ కోసం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వెలుగు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నట్లు వెలుగు ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శుక్రవారం కొండలోగం పంచాయతీ పట్టులోగంలో ఇంటింటికి వెళ్లి జీడి రైతులందరిని సమావేశపర్చి అవగాహన కల్పించారు. జీడి పంటతో పాటు వారు ఉత్పత్తి చేసిన చిరుధాన్యాలకు కూడా పలవరైజ్డ్ మిషన్స్ మంజూరు చేసి రాగి పిండిని ఉత్పత్తి చేసి ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యంతో మార్కెటింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ స్వామినాయుడు, ముఖలింగం, తారక మోహన్, బాలకృష్ణ, మంగమ్మ, మీనాక్షితో పాటు విడివికె ప్రతినిధులు దాలమ్మ పాల్గొన్నారు.


రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి

రహదారి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

బిటి రహదారి పనులకు పల్లిసారథి సర్పంచ్ బత్తిని కుసుమ, గరుడుభద్ర సర్పంచ్ గూడ గిరిజ, రాజాం సర్పంచ్ పిట్ట గీతారాణిలతో కలిసి ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఉపాధిహామీ పథకం నిధులతో పల్లిసారధి రైతు భరోసా కేంద్రం నుంచి గరుడిభద్ర, బొడ్డపాడు గ్రామాలను కలిపే బిటి రహదారి వరకు రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, పిట్ట జోగారావు, గూడ ఈశ్వరరావు, బత్తిని హేమంతరావు, కొండే సూరి, రాహుల్, మోహన్, పిట్ట రామారావు, పోతనపల్లి దివాకర్, కృష్ణ, ఉదయ్, పాపారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులో ఉన్న ప్రధానమైన సమస్యలుపైన వైసిపి పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి, వైసిపి పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్‌లు కమీషనర్ ఎన్.రామారావుకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో వివిధ వార్డుల పరిధిలో డ్రైనేజీలో, రోడ్లు పక్కన చెత్త పేరుకుపోవడంతో చెత్త నుంచి దుర్గంధం వ్యాప్తిచెంది దోమలు వృద్ధి చెందడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వివిధ వార్డుల్లో వీధికుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజల రాకపోకల సమయంలో, ముఖ్యంగా పిల్లలు పాఠశాలలకు వెళ్ళేటప్పుడు, వచ్చే సమయంలో వెంబడిస్తూ గాయపరుస్తున్నాయని దీనిపై చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలో ప్లాస్టిక్ కవర్లు వినియోగం విరివిగా


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జరుగుతుందని, ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన తరువాత ఎక్కడకక్కడ పడివేయడం వలన ప్లాస్టిక్ కవర్లు నేలపైన పేరుకుపోయి భూమిలోకి నీరు ఇంకకుండా అడ్డంకిగా మారుతున్నాయన్నారు. తక్షణమే పై సమస్యలపై చర్యలు తీసుకొని ప్రజారోగ్యం కాపాడాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బగాది సింహాచలం, నెయ్యల శివ, తలగాన కిషోర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పనులు పరిశీలన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఎప్పుడూ లేని విధంగా తాగునీటి ఎద్దడి ఈసారి రావడంతో తాగునీరు కోసం ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఇటీవల ఇచ్ఛాపురంలో పర్యటించిన కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు తాగునీటి సమస్య ఆయన దృష్టికి రావడంతో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్‌తో కలిసి జిల్లాస్థాయి అధికారులతో గత నెల 20న ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం తాగునీటి సమస్య పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ నుంచి గాని, ఉద్దానం ప్రాజెక్టు నుంచి గాని బాహుదా నీటి సరఫరాకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. దీంతో అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన బాహుదా నదిలో అనుసంధానం చేయడానికి కావాల్సిన చర్యలు తీసుకున్నారు. దీంతో బాహుదా నది నుంచి పట్టణంలో సంతపేట వద్ద పంపు హౌస్‌కు పైపులైన్ ఏర్పాటు


పైపులైన్ పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

చేస్తున్నారు. శుక్రవారం జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకా రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రమేష్ పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ మున్సిపల్ అధికారులకు సూచించారు. మరో రెండు రోజుల్లో నీరు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది.

రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో ద్వితీయ స్థానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రాచీన క్రీడల్లో ఒకటైన కర్ర సాము (సిలంబం) రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీకాకుళం విద్యార్థులు ద్వితీయస్థానం దక్కించుకున్నారు. గత నెల 30న ఏలూరు జిల్లా కలిదిండిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో రన్నర్సుగా నిలిచారు. జిల్లాకు చెందిన దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మాస్టర్ ఆర్ట్స్ బృందం ఈ బహుమతిని దక్కించుకున్నారు. టీంకోచ్ బలగ హర్షవర్ధన్ ఆధ్వర్యాన రాష్ట్రస్థాయి పోటీల్లో బృందం సభ్యులు పాల్గొని సత్తా చాటారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను శుక్రవారం నగరంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన అభినందించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు


విజేతలను అభినందిస్తున్న వాకర్స్

జోగినాయుడు, పిజి గుప్త మాట్లాడుతూ అంతరించిపోతున్న ప్రాచీన క్రీడలకు మళ్లీ పూర్వ వైభవాన్ని తెచ్చే ప్రయత్నంలో విద్యార్థులు చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గుడ్ల జగ్గారావు, గేదెల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

జానపద కళా ప్రదర్శనలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రజా చైతన్యం కోసం కళలు నిరంతరం వర్ధిల్లాలని సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. గరుడభద్ర షైనింగ్ స్టార్ యువజన సంఘం 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రముఖ జానపద కళాకారులచే జానపద కళా ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం యువజన సంఘం సభ్యులు, పంచాయతీ సర్పంచ్, గ్రామకమిటీ పెద్దలు, మహిళలు సమక్షంలో కళాకారులకు సన్మానాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గూడ


కళాకారులకు సన్మానం చేస్తున్న ప్రతినిధులు

ఈశ్వరరావు, యువజన సంఘం అధ్యక్షులు వై.సంతోష్ కుమార్, గ్రామ సంఘం కార్యదర్శి చెళ్లూరు పాపారావు, వై.ధర్మారావు, ఆనందరావు, ధానేష్, భాస్కరరావు, అప్పారావు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.


క్రీడలు ప్రారంభిస్తున్న రమేష్

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి- కవిటి

మానసిక ఉల్లాసానికి దోహదపడే క్రీడలు నేటి యువతకు అవసరమని, అందులో భాగంగా బిజి పుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాన్ని యువత, విద్యార్థులు వినియోగించుకోవాలని సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు బల్లెడ రమేష్ తెలిపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో ఎనిమిదేళ్ల నుంచి పదహారేళ్ల వయసు గల బాలబాలికలు శిక్షణ కల్పించనున్నట్టు శిక్షకులు నేతాజీ, రమేష్ తెలియజేశారు. నెల రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో పాల్గొన్న బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ వంటి క్రీడల్లో తర్ఫీదు ఇవ్వనున్నట్టు తెలిపారు.


సర్పంచ్‌లతో మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ బేబీ

నాటుసారా విక్రయాలు వద్దు

ప్రజాశక్తి- సోంపేట


గ్రామాల్లో నాటుసారా విక్రయాలు జరపకుండా చర్యలు తీసుకోవాలని కొర్లం, కర్తలి పాలెం, బేసి రామచంద్రపురం, బట్టి గల్లూరు, పాలవలస పంచాయతీల సర్పంచ్‌లకు ఎక్సైజ్ సిఐ కె.బేబీ ఆదేశించారు. శుక్రవారం స్థానిక స్టేషన్‌లో వారితో సమావేశం నిర్వహించారు. మే నెలలో ఆయా పంచాయతీల్లో గ్రామదేవతల సంబరాలు జరగనున్న నేపథ్యంలో నాటుసారా విక్రయాలు జరపకుండా సర్పంచ్‌లే బాధ్యత వహించాలని సూచించారు. అలాగే సంబరాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అలాగే నవోదయం 2 కార్యక్రమంలో భాగంగా మందస మండలంలో జరిపిన దాడుల్లో 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు.


ప్రారంభిస్తున్న ఎంపిపి ఈశ్వరమ్మ

ఎంపిడిఒ కార్యాలయం పున: ప్రారంభం

ప్రజాశక్తి- మెళియాపుట్టి


శిథిలావస్థకు గురైన స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి దాదాపు రూ.20 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టారు. సమావేశ మందిరంతో పాటు ఇతర గదులను అభివృద్ధి చేశారు. శుక్రవారం ఎంపిపి రాణా ఈశ్వరమ్మ కార్యాలయాన్ని పున్న ప్రారంభోత్సం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు, ఇఒపిఆర్‌డి రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఇఇ సత్యాజీ

పెండింగ్ ఇళ్లు పూర్తి చేయాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పెండింగ్‌లో ఉన్న ఇళ్లు జూన్ 12 నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణశాఖ డిఇఇ వి.సత్యాజీ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12 నాటికి ఇచ్ఛాపురంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. అర్బన్, వార్డు అనిమిటీస్ సెక్రెటరీలు, రూరల్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి హౌసింగ్ ఇఇ వి.నరసింగరావు, ఇచ్ఛాపురం రూరల్ హౌసింగ్ ఎఇ విశ్వనాధ్, అర్బన్ ఎఇ వి.ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి దాసు

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సోంపేట

మండల కేంద్రంలోని సోమ పోలమాంబ దేవాలయం నుంచి సత్యనారాయణ స్వామి దేవాలయం వరకు మంజూరైన రహదారి పనులకు శుక్రవారం స్థానిక ఎంపిపి దాసు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగిరి శరత్, వెంకటరమణ, పి.బైరీస్వామి, సిహెచ్ భీమారావు, జి.కామేష్, లక్ష్మీనారాయణ, విష్ణుమూర్తి, ఎం.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ కార్యదర్శికి అరుదైన గౌరవం

శ్రీకాకుళం: జిల్లా గ్రంథాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న బుర్రి కుమార్ రాజాకు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యాన ఆయనకు అభినందన ప్రశంసా పత్రాన్ని గజల్ శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిన పెహలగాం అమరజ్యోతి కవి సమ్మేళనంలో అమరులకు అశృతర్పణం పేరిట దేశభక్తి, దేశ సమగ్రత, ఐకమత్యం అనే అంశంపై ప్రతిభను ప్రదర్శించిన ఆయనకు అభినందన ప్రశంసాపత్రం లభించింది. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక ఉత్తరాంధ్ర కన్వీనర్ ఈ వేమన, సీనియర్ జర్నలిస్టు, రచయిత జంధ్యాల శరత్ బాబు ఆయనను అభినందనలు తెలిపారు.

కిశోర బాలికల శ్రేయస్సే లక్ష్యం


కవిటి : మాట్లాడుతున్న శారద

ప్రజాశక్తి- కవిటి

కిశోర వికాస బాలల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంరక్షణ కార్యదర్శి శారద తెలిపారు. మండలం వైజి పుట్టుగ అంగన్వాడీలో కిషోర బాలికల వికాసంపై శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శారదా పాడి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలకు సాధికారిత కల్పిస్తూ, వారికి స్వావలంబన కలిగేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ భారతి, ఎస్.లక్ష్మీ, బి.శశి, తిలోత్తమ, కె.జ్ఞానావతి పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: మండలంలోని కోష్ట సచివాలయంలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా మొదటి రోజు శిబిరం ప్రాధాన్యత, లక్ష్యాలు, పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్.శ్రీధర్, మహిళా పోలీస్ బమ్మిడి అమ్మోజీ సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం చిన్నమ్మడు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.


రణస్థలం రూరల్ : మాట్లాడుతున్న అమ్మోజీ

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎపి మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఆరవ తరగతి ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో బొడ్డేపల్లి యోజిత్ మెరుగైన ఫలితాలు సాధించాడు. మండలంలోని పాత నిమ్మతొర్లువాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి బొడ్డేపల్లి యోజిత్ 100 మార్కులకుగాను 95 మార్కులు సాధించి జిల్లాలో మొదటిస్థానంలో, రాష్ట్రంలో నాలుగవ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధువులు యోజిత్‌ను అభినందించారు.

పలాస: మండలం కొత్త పారసాంబ గ్రామానికి చెందిన కె.రీస్మిత ఏప్రిల్ నెలలో పాతపట్నం ఎపి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. 100 మార్కులకు పరీక్ష నిర్వహించగా 90 మార్కులు సాధించి అర్హత పొందింది. పారసాంబ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బమ్మిడి హిమబిందుతో పాటు ఉపాధ్యాయులు వాణిశ్రీ అత్యుత్తమ బోధనలే తమ కుమార్తె విజయానికి కారణమని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. రీస్మిత ఎపి మోడల్ స్కూల్‌కు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులకు గ్రామస్తుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

వికలాంగులకు అండగా నిలవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

వికలాంగులపై ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించి వారికి అండగా నిలిచి ఆదుకోవాలని వాకర్స్ ఇంటర్నేషనల్-102 గవర్నర్, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొంక్యాన మురళీధర్ అన్నారు. కొంక్యాన రాజేశ్వరి నాలుగో వర్ధంతి సందర్భంగా నగరంలోని మదర్ థెరిస్సా హోంలో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు శుక్రవారం భోజన వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కోట సావిత్రమ్మ, కొంక్యాన వేణుగోపాల్, మంగమ్మ, సరోజ, సీతా వెంకటలక్ష్మి, చైతన్య,


భోజన వితరణ చేస్తున్న మురళీధర్

శివశంకర్, గౌతమ్, ప్రేమచంద్, మోక్షశ్రీ, శిష్టు లిఖిత్నాయుడు, మదర్ థెరిస్సా, హోమ్ సిస్టర్స్ పాల్గొన్నారు.


గుండ దంపతులు

చంద్రబాబుకు 'గుండ' లేఖ

శ్రీకాకుళం: అమరావతి పునర్నిర్మాణం సభకు ఆహ్వానం పంపిన సిఎం చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కృతజ్ఞతలు తెలిపారు. అయితే సభకు తన వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోతున్నాని ఆమె తిరిగి చంద్రబాబుకు లేఖ రాశారు. గుర్తుంచుకుని ఆహ్వానించినందుకు ఆమె ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ఆమె ఈ లేఖ రాశారు. తన భర్త, మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణకు ఇటీవలే బ్రెయిన్ సర్జరీ జరిగి, అనారోగ్యంతో ఇంటిపట్టునే ఉంటున్నారని, ఆయన యోగక్షేమాలు చూసుకునేందుకు దగ్గరే ఉండాల్సి ఉన్నందున తామిద్దరం సిఎం ఆహ్వానాన్ని మన్నించి హాజరు కాలేకపోతున్నామని లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి రాలేకపోవడం, తమను బాధిస్తున్నా తప్పడం లేదని ఆ లేఖలో గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు.

ప్రకతి వ్యవసాయంపై సమీక్ష

ఆమదాలవలస: ప్రకృతి వ్యవసాయంపై జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి ప్రధానమైన నవధాన్యాల సాగును క్షేత్రస్థాయిలో ప్రతిఒక్కరూ పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి అవసరమైన పంటల సాగుకు ముందస్తు ప్రణాళికలు వేసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని రైతులతో చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం ధనుంజయ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం బలోపేతం కావడానికి గ్రామాల్లో ఎన్.పి.ఎం షాపులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణ మరింత ఎక్కువ విస్తీర్ణంలో జరిగేలా సిబ్బంది పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎడిఎ భవానీశంకర్, రీజనల్ అధికారులు ప్రకాష్, హేమ సుందర్, స్టేట్ టీం శ్రీరామ్, డివోత్తం, జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


చెంగల్వ పూలు

విరబూసిన చెంగల్వ పూలు

ప్రజాశక్తి- పోలాకి

మండలం సంతలక్ష్మీపురం సర్పంచ్ యారబాటి నీలవేణి రమణ ఇంటి ఆవరణలో చెంగల్వ పూలు కనువిందు చేస్తూ చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. ఏడాదిలో ఒక్క 'మే' నెలలో మాత్రమే పూయడం వీటి విశిష్టత. పూసిన తర్వాత సుమారు పదిహేను నుంచి ఇరవై రోజులు వరకు వాడి పోకుండా ఉంటాయి. ముఖ్యంగా ఈ పూలను విష్ణు అవతారాలు, ప్రత్యేకించి లలితాదేవిలకు అత్యంత ప్రీతిపాత్రమైనవిగా విశేషించి పూజిస్తారు. ఔషధ గుణాలు ఉండడం కూడా వీటి ప్రత్యేకత.


పనులు పరిశీలిస్తున్న కమిషనర్

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

ప్రజాశక్తి- పలాస

పలాస, కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ ఎన్.రామారావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కొరకు ఇటీవల ప్రజా ప్రతినిధుల నుంచి ప్రజల నుంచి వచ్చిన పలు వినతుల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రమాదాలను అరికట్టడానికి మున్సిపల్ సాధారణ నిధులతో శుక్రవారం స్పీడ్ బ్రేకర్లను చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అలాగే ఇందిరా చౌక్ వద్ద బిటి రోడ్ ప్యాచ్ వర్క్, జీడిపిక్క సెంటర్ వద్ద బిటి రోడ్ ప్యాచ్ వర్క్, అక్కుపల్లి జంక్షన్ వద్ద కూడా స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రజా దర్బార్‌తో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని మండల టిడిపి అధ్యక్షులు నూక అప్పలసూరన్నాయుడు (రాజు) తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 62 వినతులు అందినట్లు ఆయన తెలిపారు. రాజుతో పాటు జిల్లా టిడిపి నాయకులు బివి రమణమూర్తి, వండాన మురళీ, అన్నెపు భాస్కరరావు, తంగి గురయ్య పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి

ప్రజాశక్తి- పలాస

మోడీ ప్రభుత్వం సిపిఐ (మావోయిస్టు) పార్టీతో బేషరతుగా శాంతి చర్చలను జరపాలని ఆపరేషన్ కగారును ఆపి కాల్పులు విరమణను ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా న్యూడెమోక్రసీ నిర్వహించిన ధర్నాకు ప్రకాష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసులను పట్టించుకోకుండా నిరంకుశంగా వారిని కూడా హతమరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్ట కొండల్ని పారా మిలటరీ బలగాలతో చుట్టివేయడంపై న్యూడెమోక్రసీ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తోందని, ఈ ప్రాంతంలో ఉన్న మావోయిస్టు నాయకులను, కార్యకర్తలను చంపే లక్ష్యంగా సాయుధ బలగాలను కేంద్రీకరించటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా సహాయకార్యదర్శి వంకల మాధవరావు, జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పలు వామపక్ష ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.